

రైట్‌అప్: మాట్లాడుతున్న వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

వారంలోపు సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

వారంలోపు సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన సెక్టార్ అధికారులను, సెక్టార్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం కర్నూలు నగరంలోని పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోని ఆడిటోరియంలో సెక్టార్ అధికారులకు, సెక్టార్ పోలీసు అధికారులకు కలెక్టర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మూడు రోజుల్లో వల్నరబిలిటి మ్యాపింగ్‌కు సంబంధించిన వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. వారంరోజుల్లోపు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఒక పోలింగ్ స్టేషన్‌లో 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరగడం, 10 శాతం కంటే తక్కువ పోలింగ్ జరగడం, శాంతిభద్రతల సమస్య వల్ల ఎఫ్ఐఆర్ నమోదు కావడం వంటి 6, 7 కారణాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా.. లేదా అనే అంశంపైనే సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు ఎక్కువ దృష్టి సారించారని చెప్పారు. ఈవారం రోజులు మాత్రం వల్నరబిలిటి, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఫైనలైజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల నివేదికలు సిద్ధం చేసి సెక్టార్ అధికారులు సంతకం చేసిన వాటిని రిటర్నింగ్ అధికారులు పరిశీలించి వచ్చే గురువారం నాటికి సమర్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నివేదికతో పాటు సెక్టార్ మ్యాప్స్ కూడా సమర్పించాలన్నారు. సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ... సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తింపు ఆధారంగా భద్రత ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుందని, చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను గుర్తించిన తర్వాత రిటర్నింగ్ అధికారులు, ఎస్‌డిపిఒ, ఆర్‌డిఒలతో సమావేశం నిర్వహించుకుని ఫైనలైజ్ నివేదిక ఇవ్వాలన్నారు. జెసి నారపురెడ్డి మౌర్య, డిఆర్ఒ మధుసూదన్ రావు, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్-3 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళీ, హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్-4 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

క్రీడాకారులకు కలెక్టర్ అభినందన

'ఆడుదాం ఆంధ్ర' క్రీడల్లో వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ క్రీడల్లో రెండు, మూడో స్థానాలను సాధించిన క్రీడాకారులను కలెక్టర్ డాక్టర్ జి.సృజన అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. క్రీడలు జీవితంలో ఎల్లప్పుడూ భాగమై ఉండాలని తెలిపారు. క్రీడలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండవచ్చని చెప్పారు. క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సమైక్య భావం పెరుగుతోందని, చదువులో కూడా బాగా రాణిస్తారని తెలిపారు. సిఇఒ సెట్కూర్ రమణ, డిఎస్‌డిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ సృజన

ప్రతి కుటుంబానికీ రూ.5 వేలు

కరువు భత్యం ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కరువు బారి నుంచి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రతి కుటుంబానికీ రూ.5 వేలు భత్యం ఇవ్వాలి ఇవ్వాలని వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని మండలం జాలమంచి గ్రామ ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనికి వెళ్లినా వారాల తరబడి బిల్లులు రావడం లేదని, చేసిన పనికి గిట్టుబాటు కూలి కూడా లభించడం లేదని కూలీలు వాపోయారు. సాగునీరు లేకపోవడం వల్ల వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడారు. జాలమంచి గ్రామంలోని ఎస్సీ కాలనీలో 120 కుటుంబాలు ఉండగా 80 కుటుంబాలు వలస వెళ్లడం.. కరువు ప్రభావానికి దర్పణం పడుతోందని తెలిపారు. ప్రభుత్వం కరువు మండలాల్లో 50 రోజుల పని దినాలను పెంచినా... గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు మాత్రం ఈ అవకాశం లేదన్నారు. స్థానికంగా ఉపాధి లభించక సుదూర ప్రాంతాలకు వెళ్లి అనారోగ్యాలు పాలవుతూ మృత్యువాత పడుతున్నారని తెలిపారు. జాలమంచి గ్రామంలో ఆనంద్, తిక్కన అనేవారు వలస వెళ్లి అనారోగ్యం పాలై మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు అప్పులు కావడం, పంటలు పండక రైతులు, వ్యవసాయ కూలీలు వలస వెళు_న్నారని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించడంతోపాటు రూ.350 గిట్టుబాటు కూలి లభించేలా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాల్లో కూడా సీజనల్ హాస్టల్ ప్రారంభించి గ్రామీణ విద్యార్థులు విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిపిఎం మండల, పట్టణ అధ్యక్షులు కె.లింగన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

ఎసిబి వలలో వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్

- రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన మహేశ్వరి
- కూరగాయల లైసెన్స్ మంజూరుకు లంచం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో సూపర్‌వైజర్ మహేశ్వరి లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో లంచం తీసుకుంటున్న మహేశ్వరిను ఎసిబి డీఎస్పీ వెంకటాద్రి తమ సిబ్బందితో కలిసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి డీఎస్పీ వెంకటాద్రి వివరాల మేరకు... ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో కూరగాయల హోల్‌సేల్ లైసెన్స్ కోసం రఘు, వినయ్‌లు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి లైసెన్స్ మంజూరయింది. మంజూరయిన లైసెన్స్ పత్రాలను ఇవ్వడానికి మహేశ్వరి రూ.30 వేలు డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకోలేమంటూ.. రూ.15 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని వినయ్, రఘులు ఈనెల 21న ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. గురువారం మధ్యాహ్నం వినయ్ చేతుల మీదుగా మహేశ్వరి రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కారు. మహేశ్వరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎసిబి డీఎస్పీ వెంకటాద్రి తెలిపారు. మహేశ్వరిని అదుపులోకి తీసుకుని కర్నూలుకు తరలించారు. వ్యవసాయ మార్కెట్‌లో కూరగాయల హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్న వినయ్ వైసిపి 3వ వార్డు ఇన్‌ఛార్జీగా ఉన్నారు. వినయ్ భార్య స్వాతి 3వ వార్డు వైసిపి కౌన్సిలర్‌గా పని చేస్తున్నారు.



ఎసిబి అధికారులకు పట్టుబడిన మహేశ్వరి

శాంతియుత వాతావరణం నెలకొల్పాలి

- విసిలు సాయి గోపాల్, ఫైజల్ రెహమాన్ - కెవిఆర్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న ఎడతెగని పోరాటాన్ని ఆపి శాంతియుత వాతావరణం నెలకొల్పాలని వైస్ ఛాన్సిలర్లు సాయి గోపాల్, ఫైజల్ రెహమాన్ తెలిపారు. గురువారం నగరంలోని కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షత వహించారు. క్లస్టర్ వర్సిటీ వైస్ ఛాన్సిలర్ సాయిగోపాల్, ఉర్దూ వర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఫైజల్ రెహమాన్, ఉస్మానియా కళాకాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తూ వారు మాట్లాడారు. దేశాల మధ్య సమైక్యత అవసరమని, సర్దుబాటు లేకుండా పోతే ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతారని, దేశాభివృద్ధి కుంటు పడుతుందని తెలిపారు. విశ్వ సామరస్యత భావం అవసరమని చెప్పారు. విద్రోహక చర్యలు ఆ దేశాల మధ్య సామరస్యాన్ని దెబ్బ తీస్తాయని, వసుధైక కుటుంబం భావన అవసరమని అన్నారు. శాంతియుతమైన పరిష్కారాలు దేశాల మధ్య తప్పక చేసుకోవాలని తెలిపారు. వందేళ్లుగా సాగుతున్న పాలస్తీనా, ఇజ్రాయిల్ గొడవలకు మేధావులు పరిష్కారం కనుగొనాలని కోరారు. సర్వ ప్రగతి శాంతి మూలంగానే సాధించబడుతుందని తెలిపారు. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సాహిత్య ఆధ్వర్యంలో రెండు రోజుల సదస్సు నిర్వహించారు. అధ్యాపకులు డాక్టర్ అక్తర్ భాను, డాక్టర్ దేవికారాణి, డాక్టర్ సునీత, డాక్టర్ పార్వతి, డాక్టర్ సుశీల, డాక్టర్ రాధారమణి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ఆరతి చక్ర, డాక్టర్ వేదవతి, డాక్టర్ లత, డాక్టర్ హవీలా, డాక్టర్ నజీరుద్దీన్, డాక్టర్ ఖాజామొద్దీన్, డాక్టర్ నజాయతుల్లా, డాక్టర్ నజీర్ అహ్మద్, డాక్టర్ జి.మహబూబ్ బాష, డాక్టర్ ఎస్.మహబూబ్ బాష, సైకాలజిస్ట్ జ్యోతిర్మయి మణికంఠ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న విసిలు సాయి గోపాల్, ఫైజల్ రెహమాన్

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హాఫీజ్ ఖాన్ తన తండ్రి మోయిజ్ ఖాన్‌తో కలిసి గురువారం విజయవాడలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైసిపి జెండాను కర్నూలు నగరంలో ఎగరవేసేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకు సహకరించాలని సిఎంను కోరారు.



సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి పూలబొకే అందజేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఆయన తండ్రి మోయిజ్ ఖాన్

ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు లీగల్

జనన, మరణ, కుల, ఆదాయ, వివాహ ధ్రువీకరణ పత్రాలు త్వరగా మంజూరు చేయాలని జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి వెంకట నాగ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవ అధికారి సంస్థ కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల జారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను ఇప్పుడు సచివాలయాల ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, పారా లీగల్ వాలంటరీస్, న్యాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - సి.బెళగల్

సి.బెళగల్‌లో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట గురువారం వైభవంగా జరిగింది. గ్రామంలో భక్తుల సందడి, సందర్శకుల రాకపోకలు పోటెత్తాయి. విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజ స్తంభ ప్రతిష్ట కూడా ఏర్పాటు చేయడంతో గ్రామంలో పండగలా సాగింది.

తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - సి.బెళగల్

తాగునీటి సమస్యపై అధికారులు తగు దృష్టి సారించాలని ఎంపిపి బొంతల మునెప్ప కోరారు. గురువారం సి.బెళగల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి సమీపిస్తుండడంతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు, సర్పంచులు గ్రామాల్లో దృష్టి సారించి పరిష్కారం దిశగా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : నిత్యం క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా చదువుల్లో రాణిస్తారని ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ తెలిపారు. టైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ ఎంపిక పోటీల్లో నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎల్లో, గ్రీన్ బెల్టులు సాధించారు. విద్యార్థులకు బెల్టులు ప్రిన్సిపాల్ అందచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, రాధా పాల్గొన్నారు.




ఎల్లో, గ్రీన్ బెల్టులు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్ తదితరులు

రానున్న ఎన్నికల్లో టిడిపిదే విజయం

- కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

ప్రజాశక్తి - మద్దికెర

రానున్న ఎన్నికలల్లో టిడిపి ఘనవిజయం సాధిస్తుందని కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామానికి చెందిన నక్కల రామాంజనేయులు మనమడు నక్కల మేఘనాథ్, మేఘల వివాహ వేడుకలకు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, టిడిపి ఇన్చార్జ్ కెఈ శ్యాం కుమార్‌లు హాజరై వధూవరులను గురువారం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నక్కల దామోదర్, నక్కల రమేష్‌లు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, కేఈ శ్యాం కుమార్‌లకు స్వాగతం పలికి శాలువా పూలమాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్తు మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, సహకార సంఘం మాజీ అధ్యక్షులు వైవి ప్రభాకర్ రెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు పెండేకల్ కారం భాస్కర్ రెడ్డి, పగిడిరాయి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాగంటయ్య, నాయకులు ఎర్ర మీసాల సుంకయ్య, బేతపల్లి లాలప్ప, డీలర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు

యునానీ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటుకు కృషి : ఎంపి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలులో యునాని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసేందుకు కషి చేస్తున్నామని కర్నూల్ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ అన్నారు. నేషనల్ యునాని రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరక్టర్ డాక్టర్ యూనిస్ మున్షి ఆధ్వర్యంలో యునాని వైద్య బృందం గురువారం కర్నూల్ నగరంలో పర్యటించింది. కర్నూలులో యునాని రీసెర్చ్ కోసం ఎంపీ సహకారంతో రెండెకరాల భూమి కేటాయించారు. ఆ స్థలాన్ని యునాని వైద్య బృందం పరిశీలించారు. అనంతరం ఎంపీ కార్యాలయంలో ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్‌ని యునాని వైద్య బృందం కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత మొట్ట మొదటి కేంద్ర ప్రభుత్వ సంస్థ యునాని రీసెర్చ్ వైద్యం కర్నూలు జిల్లా ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపి యునాని డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో యునాని మెడికల్ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యునాని వైద్యులు జవాదుల్ హాక్, రమేష్, హాబీబుల్లాహ్, విశ్రాంత తహసీల్దార్ రోషన్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్‌ను కలిసిన యునాని వైద్య బృందం

హంద్రీలో గుర్రపు డెక్క తొలగింపు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని జొహరాపురం వద్ద హంద్రీనదిలో క్రేన్‌లు, తెప్పల సాయంతో గురువారం గుర్రపు డెక్క తొలగింపు చేపట్టారు. నగర పాలక సీనియర్ ఎంటమాలజిస్ట్ వెంకటేశులు హంద్రీ నదిలో పైరోసిన్ నూనెతో యాంటీలార్వా స్ప్రే చేశారు. నది అంచులలో ఆయిల్ బాల్స్ చేశారు. నగరంలోని 45వ సచివాలయం ఇందిరమ్మ కాలనీ సచివాలయ పరిధిలో డెంగీ కేసు ఇంటి వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. దోమల లార్వా లేకుండా యాంటీలార్వా స్ప్రే చేయించారు. ప్రజారోగ్య, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ షాపులకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ షాపులకు గురవారం కర్నూల్ నగర పాలక సంస్థ పాత కౌన్సిల్ హాల్‌లో వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూల్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.వి .రామలింగేశ్వర్ మాట్లాడుతూ కింగ్ మార్కెట్ 52 / 72-సి, 53/150-ఎఫ్, శ్రీనివాస థియేటర్, ఎంపిఎల్ కాంప్లెక్స్-2, ఎన్ఆర్ నగర్ ఎంపిఎల్ కాంప్లెక్స్-4 షాపులకు వేలం పాటలు నిర్వహించిటనట్లు తెలిపారు.

పెద్దహుల్తిలో తాగునీరు వృధా

ప్రజాశక్తి - మద్దికెర : పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ సమీపంలో తాగునీరు వృధాగా పోతోంది. అంగన్‌వాడీ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్ల కొళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరంతా వృధాగా పారిపోతూ మురికి కాలువలో కలుస్తోంది. తాగునీటి వృధాను గ్రామంలోని సచివాలయ అధికారులు చూస్తున్నా పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీరు వృధా కాకుండా కొళాయిలకు ట్యాప్‌లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వృధాగా పోతున్న తాగునీరు



సై సైరా నరసింహారెడ్డి నాటక కళాకారులను సన్మాంచిన దృశ్యం

బ్రిటీష్ వారిని గడగడలాడించిన ధీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయిన అమరవీరునిగా, స్వాతంత్ర సమరయోధునిగా చరిత్రలో మన్ననలు అందుకున్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పలువురు కళాకారులు రచయితలు టీజీవి కళాక్షేత్రంలో గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. నరసింహారెడ్డి జీవితంపై పాలెగాడు నవలా రచయిత అజీజ్, సై సైరా నరసింహారెడ్డి వెండినంది నాటక అవార్డు గ్రహీత దర్శకులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ మొదటి స్వాతంత్ర సమరం కంటే ముందే కోయిలకుంట్లలో బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి ముప్పు తిప్పలు పెట్టిన వీరుడు నరసింహారెడ్డి అన్నారు. 1847లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను ఉరి తీసిందన్నారు. ఈ సందర్భంగా వెండి నంది సాధించిన సై సైరా నరసింహారెడ్డి నాటక కళాకారులు శ్రీనివాస్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, మహమ్మద్ మియా, కాంతారావు, క్రిస్టఫర్, సామ్యూల్, ఎంఆర్ రాధిక, బలరాంలను అజీజ్, పత్తి ఓబులయ్య శాలువలతో సన్మానించారు అంతకుముందు నరసింహారెడ్డి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రద్ధాంజలి ఘటించారు.

గౌతమికి డాక్టరేట్ డిగ్రీ అవార్డ్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : కర్నూల్ నగరానికి చెందిన జీవిత భీమా సంస్థ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్, జెవివి రాష్ట్ర మాజీ నాయకులు శేషాద్రి రెడ్డి కుమార్తె కొత్త కాప గౌతమికి గురువారం తిరుపతిలోని ఐఐటిలో జరిగిన స్నాతకోత్సవంలో కొత్త ఆర్థిక శాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ప్రదానం చేశారు. ఈమెకు ఆర్థిక శాస్త్రంలో 'ఫైనాన్షియల్ డెవలప్మెంట్ అండ్ ఇండస్ట్రీయల్ జయిజేషన్' -ఎంపీరికల్ స్టడీస్' టాపిక్‌లో అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆమెకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.



అవార్డును అందుకుంటున్న గౌతమి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- బాధితులకు చెక్కు పంపిణీలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఆర్థిక సహాయం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి యువ నాయకులు వై.ధరణీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజక వర్గంలోని కోసిగి మండలం మూగలదొడ్డి గ్రామంలో కురువ బంగి సిద్ధ, బంగి నర్మద దంపతులకు కుమారుడు సాధిక్‌కు ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో రూ.లక్ష చెక్కును అందజేశారు. సాధిక్‌కు పుట్టుకతోనే మతిస్థిమితం లేకపోవడంతో గ్రామ నాయకుల ద్వారా వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి సూచనలతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సిఎం రిలీఫ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువ నాయకులు ధరణి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాధిక్ తల్లిదండ్రులు బంగి సిద్ధ దంపతులు ఎమ్మెల్యేకు, ధరణీ రెడ్డికి, మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ రెడ్డికి శాలువా, పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ నాయకులు సోమేష్, ఆంజనేయ, హుస్సేని, ఈరన్న, అగసనూరు గ్రామ ఎంపిటిసి సభ్యులు ప్రహ్లాద్, ఎంకె.నాగేంద్ర పాల్గొన్నారు.

వాలంటీర్లు ప్రభుత్వానికి సారథులు

- వైసిపి ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



వాలంటీర్లతో ఉన్న బుట్టా రేణుక, నాయకులు

వాలంటీర్లు ప్రభుత్వానికి సారథులని వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుట్టా రేణుక పేర్కొన్నారు. గురువారం స్థానిక కుర్ణి కల్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి అధ్యక్షతన వాలంటీర్లకు పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బుట్టా రేణుక హాజరయ్యారు. అవార్డుకు ఎంపికైన వార్డు వాలంటీర్లకు బుట్టా రేణుక శాలువా, మెడల్‌తో ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వార్డు వాలంటీర్లు కీలకంగా వ్యవహరించి ప్రజలకు మరింత చేరువగా ఉండి, మళ్లీ వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కెఎస్.రఘు, కుర్ణి కార్పొరేషన్ ఛైర్మన్ బుట్టా శారదమ్మ, వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, వైడబ్ల్యుసి ఛైర్మన్ షబ్బీర్, కౌన్సిలర్ బోయ బజారి పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్టాపన

ప్రజాశక్తి- దేవనకొండ



విగ్రహాలను తీసుకెళ్తున్న రామదాస్ గౌడ్ దంపతులు

మండలంలోని గుండ్లకొండ గ్రామంలో గురువారం సీతారాముల, ఆంజనేయ, శివాలయ, వీరభద్ర, సుంకులా పరమేశ్వరి ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్టాపన గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్టాపన కార్యక్రమం కనుల పండువగా సాగింది. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. విగ్రహాల దాతలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి - హాలహర్వి

హాలహర్వి ఎంపిడిఒ కార్యాలయంలో ఉత్తమ సేవా అవార్డులు పొందిన వాలంటీర్లను గురువారం వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ బి.విరుపాక్షి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లని, ఆత్మీయ బంధువులని ప్రశంసించారు. వైసిపి మండల కన్వీనర్ రామి రెడ్డి, వైస్ ఎంపిపి నాగేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విరుపాక్షి

మహిళా అభ్యున్నతే జగన్ లక్ష్యం


- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ తెలిపారు. గురువారం పట్టణంలోని వెలుగు కార్యాలయం ముందు సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడతలో భాగంగా ఎపిఎం జనార్ధన్ అధ్యక్షతన ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ చేతుల మీదుగా పొదుపు మహిళలకు రూ.5,17,98,000 విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 2019 ఏప్రిల్‌లో ఉన్న అప్పులను నాలుగు విడతలుగా మొత్తం మాఫీ చేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబనతోనే సమాజాభివృద్ధి సాధ్యమని తెలిపారు. మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకే జగనన్న మార్ట్‌లు, ఈ-మార్ట్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. వ్యాపార రంగంలో సైతం మహిళలు ఉన్నతంగా రాణించేలా ప్రోత్సహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమ చేశామని వెల్లడించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. మళ్లీ వైసిపినే ఆశీర్వదించి, గెలిపించాలని తెలిపారు. వైసిపి నాయకులు చంద్రకాంత్ రెడ్డి, వెలుగు కార్యాలయం సిసిలు, శ్రీనిధి మేనేజర్ సాధిక్, ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ శేఖర్ పాల్గొన్నారు.

ఈద్గా నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న ఈద్గా నిర్మాణానికి తనవంతుగా సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈద్గా నిర్మాణం కోసం ముస్లిం మత పెద్దలకు రూ.20 లక్షల చెక్కును అందించి మాట్లాడారు. బెంగళూరు, చెన్నై ప్రాంతాల నుంచి ఇంజినీర్ నిపుణులను పిలిపించి ఈద్గా నిర్మాణానికి మంచి డిజైన్ రూపొందించేలా చొరవ చూపుతామని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం ఈద్గాను కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. రూ.2.60 కోట్లు ప్రభుత్వం విడుదల చేసినా, చేయకపోయినా తాను మాత్రం ఈద్గాను పూర్తి చేయించి తీరుతానని తెలిపారు. ఆదోని కాజీ సాబ్ అల్తాఫ్ హుస్సేన్, జునైద్ హష్మి, అబ్దుల్ బాసిద్ ఇదాయత్, మజాహర్, అందు, నాసిర్, హఫీజ్ పాల్గొన్నారు.



ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు

ఇద్దరు చిన్నారులకు డెంగీ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని కుంకనూరు గ్రామం ఎస్సీ కాలనీలోని అభిరామ్, మనోజ్ కుమార్ అనే నాలుగేళ్ల చిన్నారులకు డెంగీ రావడంతో ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు గురువారం కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో సరైన మురుగు కాలువలు లేకపోవడంతో మురుగు నీరు నిలిచి దోమ కాటుకు గురై పలువురు జ్వరాల బారిన పడినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే గత కొన్ని రోజులుగా తమ పిల్లలు అభిరామ్, మనోజ్ కుమార్‌లకు తీవ్రంగా జ్వరం రావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఆదోని ఆస్పత్రికి తీసుకెళ్లామని, అక్కడ వైద్యులు డెంగీ జ్వరమని గుర్తించినట్లు తెలిపారు. గ్రామంలో సంబంధిత అధికారుల కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

'రాజధాని ఫైల్స్'ను ప్రదర్శించాలి

- కోర్టు ఆదేశాలను గౌరవించించాలి
- టిడిపి లీగల్ సెల్ నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాజధాని ఫైల్స్ చిత్రాన్ని ప్రదర్శించాలని, కోర్టు ఆదేశాలను గౌరవించాలని టిడిపి లీగల్ సెల్ నాయకులు అడ్వకేట్లు రషీద్, దిల్షాద్ అలీ, సోమన్న, జయచంద్ర, ఏసేపు, చంద్ర, అజారుద్దీన్ డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌కు కోర్టు స్టే వెకెట్ ఆర్డర్ కాపీని అందజేస్తూ కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ ఈ ఆదేశాలను కొనసాగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కోర్టు ఆదేశాలను అమలు చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ హామీఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మిగనూరులో 'రాజధాని ఫైల్స్' చిత్రం శ్రీనివాస టాకీస్‌లో ప్రదర్శింపబడుతుందని తెలిపారు.



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

25న రక్తనాళాల వైద్య శిబిరం

- ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు నగేష్

ప్రజాశక్తి - ఆదోని

ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎసియన్ వాస్కులర్ ఆస్పత్రి సౌజన్యంతో ఈనెల 25న ఆదోనిలోని వాసవీ కల్యాణ మండపంలో రూ.4,500 విలువ గల ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మాజీ అధ్యక్షులు నగేష్ కాకుబాళ్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. గురువారం ఆదోనిలోని వైట్ హౌస్‌లో ఉచిత శిబిరం కరప్రతాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటి వరకు 15 ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీధర్, ముఖ్య సలహాదారు డైమండ్ రఘు, ట్రెజరర్ రఘు, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్న శెట్టి, రంగ, మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు సంగీత, మమత, ట్రెజరర్ హిమబిందు, గీత పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న నిర్వాహకులు

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - నందవరం

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం టిడిపితోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం నందవరంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 3వ రోజు మాలగేరి, పూలచింత వీధుల్లో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయనకు జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలతో డప్పులు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో గ్రామాల్లోని ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని తెలిపారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారని చెప్పారు. ఈ వైసిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి శూన్యమని, సంక్షేమ పథకాల పేరుతో సంక్షోభం సృష్టించారని విమర్శించారు. అభివృద్ధిని మొత్తానికి మరిచిపోయారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో టిడిపి అధికారంలోకి వస్తుందని, తర్వాత సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీఇచ్చారు. పల్లెనిద్రలో వచ్చిన ప్రతి సమస్యనూ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండల కన్వీనర్ చిన్న రాముడు, టిడిపి సీనియర్ నాయకులు ఖాసీం వలీ, గురురాజ్ దేశాయి, మస్తాన్, వడ్డే గోపాల్, రెహమాన్, బోయ వీరేష్, రఫీ, మహేష్, కిషోర్, వెంకటేష్, నాగప్ప పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

మార్చి 10 వరకు తాగునీరు

- నీటి సంఘం మాజీ అధ్యక్షులు తప్పెట రామి రెడ్డి

ప్రజాశక్తి - హొళగుంద

తుంగభద్ర డ్యాం నుంచి తాగునీటి అవసరాల నిమిత్తం ఈనెల 19 నుంచి మార్చి 10 వరకు రోజుకు 700 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు నీటి సంఘం మాజీ అధ్యక్షులు తప్పెట రామి రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 19న తుంగభద్ర బోర్డు అధికారులు ఎల్ఎల్‌సి కాలువకు తాగునీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నీటిని పశు, పక్షాదుల కోసం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటిని స్టోరేజ్ చేసుకోవాలని చెప్పారు. ఆంధ్ర వాటా ఇంకా 2.5 టిఎంసిలు రావాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం నీరు విడుదల చేయడం వల్ల ఆంధ్ర వాటా కింద కేవలం ఒక టిఎంసి మాత్రమే ఖర్చవుతాయని చెప్పారు. ఇంకా మిగిలిన 1.5 టిఎంసిని ఏప్రిల్‌లో తాగునీటి కోసం తుంగభద్ర బోర్డ్ అధికారులతో చర్చించి విడుదల చేయించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని హాలహర్వి, హొళగుంద, కౌతాళం, ఆదోని, ఎమ్మిగనూరు తదితర మండలాలతో పాటు కర్నూలు వరకు ఈ నీరు ఎంతో ముఖ్యమని చెప్పారు. ఎక్కడా పంటలు లేకపోవడం వల్ల త్వరగా నీరు చివరి వరకు చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నీటిని వృథా చేయకుండా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కోరారు.

స్వర్ణమయమైన రాఘవేంద్రుని మూల బృందావనం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్రుని మూల బృందావనం స్వర్ణమయమై భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన భక్తులు గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు శ్రీమఠం దివాన్ విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో సేవలు చేయించిన భక్తుల చేత మోయించారు. ఈ సందర్భంగా ఊయల సేవ నిర్వహించి సేవాదారులకు ఫల మంత్రాక్షతలు అందజేశారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

- కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

అటు దేశంలో బిజెపి.. ఇటు రాష్ట్రంలో వైసిపిలు పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్యమిస్తున్న రైతులకు శాపంగా మారిందని కాంగ్రెస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నీలకంఠప్ప, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ ఢోకా విమర్శించారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. గతంలో రైతు ఉద్యమంలో పాల్గొన్న రైతులను కారుతో తొక్కించి చంపారని, మళ్లీ ఇప్పుడు బిజెపి పాలనలో బుల్లెట్ గాయాలతో యువరైతు చనిపోవడం శోచనీయమని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు వైసిపి పరిపాలన శాపంగా మారిందని ధ్వజమెత్తారు. ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో అవకతవకలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 50వేల పోస్టులు ఖాళీ ఉండగా కేవలం 3శాతం పోస్టులకే పరిమితం చేశారని, ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రాజకీయ లబ్ధి కోసం వైసిపి ఆడుతున్న 'జగన్నా'టకమని ఎద్దేవా చేశారు. సెకండ్ గ్రేడ్ టీచర్లకు బిఇడి విద్యార్హత లేదని జిఒ మొదటగా విడుదల చేసి.. తర్వాత అర్హత ఉందని రెండు జిఒలు విడుదల చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఏమాత్రం అవగాహన ఉందో రాష్ట్ర ప్రజలకు అర్థమవుతోందని చెప్పారు. కనీసం మంత్రికి డీఎస్సీ అంటే ఏంటో తెలుసో లేదో అనుమానంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. కేవలం 6100 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన జగన్మోహన్ రెడ్డికి త్వరలో నిరుద్యోగులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిరుద్యోగులకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయవాడలోని సెక్రటేరియట్ ముందు 'దగా డీఎస్సీ వద్దు.. మెగా డీఎస్సీ కావాల'ని శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు దౌర్జన్యం చేసి నిరసనకారులను అరెస్టు చేసి తీసుకెళ్లడం దారుణమని తెలిపారు. నిత్యం ప్రజల కోసం పని చేసే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీని, పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజును దౌర్జన్యంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులు, యువకులు, ఉద్యోగులు, రైతులు సరైన బుద్ధి చెప్పాలని కోరారు. నాయకులు మారుతీ రావు, సాయినాథ్, జయరాం, రామన్న యాదవ్, హనుమంతు, నిసార్, మద్దిలేటి, విజయరాజు, అహ్మద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

- డాక్టర్ శైలేష్ కుమార్

ప్రజాశక్తి- దేవనకొండ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శైలేష్ కుమార్

మండలంలో మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రీయ బాల స్వాస్థ్య డాక్టర్ శైలేష్ కుమార్, ఇన్‌ఛార్జీ అడిషనల్ డిఎంహెచ్ఒ రఘురామిరెడ్డి, స్థానిక వైద్యాధికారి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సామాజిక ఆరోగ్య అధికారులకు, మహిళ ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మార్చి 4, 5న ఇంటింటికీ వెళ్లి విచారించి బిడ్డలకు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. వైద్యాధికారులు డాక్టర్ కల్యాణ్ చంద్రశేఖర్, సిహెచ్ఒ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సూపర్‌వైజర్ సునీత, సత్యనారాయణ, మల్లికార్జున, ఖలీల్ పాల్గొన్నారు.

టిడిపి అధికారమే లక్ష్యం


- టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు ఉమ్మీ సలీమ్

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు ఉమ్మీ సలీమ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఫరిసామొహల్లా 19వ వార్డు పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను స్థానిక ప్రజలకు వివరించారు. నేడు రాయలసీమలో తాగునీరు అందించలేకపోయారని, టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో బీసీల కోసం రక్షణ చట్టం చేయనున్నట్లు చెప్పారు. పేదల కనీస ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.



ప్రజలతో మాట్లాడుతున్న సలీం



అవగాహన కల్పిస్తున్న ప్రధానోపాధ్యాయులు చిన్నప్ప

క్షయ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

- ప్రధానోపాధ్యాయులు చిన్నప్ప

ప్రజాశక్తి - ఆదోని

క్షయ (టిబి) వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు చిన్నప్ప, ఎన్‌సిసి కేశవ, ఎంపిహెచ్ఒ బాబురాజు తెలిపారు. గురువారం పట్టణంలోని సెయింట్ ఆంథోనిస్ స్కూల్ మ్యాక్ సెంటర్‌లో సచివాలయ ఎఎన్ఎంలు, ఆశాలకు టిబిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిబి రోగులను పరీక్షించి వారికి మ్యాక్ సెంటర్ నుంచే మందులు ఇస్తారన్నారు. రెండు వారాలపాటు దగ్గు ఉంటే టిబిగా అనుమానించాలన్నారు. టిబి ఉన్న వ్యక్తికి ఉదయం, సాయంత్రం జ్వరం వస్తూ ఉంటుందని తెలిపారు. బరువు తగ్గడం, శ్వాస తీసుకోవడంలో కష్టంగా ఉండడం, రక్తపు ఛారలతో కూడిన గళ్ల పడడం తదితర లక్షణాలు ఉన్న వారు ఉదయం తీసిన గళ్లను తీసుకొస్తే నిర్ధారణ కోసం పరీక్షకు పంపుతామన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకూ బిసిజి వ్యాక్సిన్ వేయించాలన్నారు. వ్యక్తికి, వ్యక్తికి రెండు మీటర్ల దూరం పాటించడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు మోచేతిని అడ్డం పెట్టకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చిత్రంలో ఎంపి, ఎమ్మెల్యే తదితరులు

ఆత్మకూరు మున్సిపాలిటీ

వైసిపిలో ముసలం

- పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా మెజార్టీ కౌన్సిలర్లు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులలోనూ వైసిపి పార్టీలో విభేదాలు బహిర్గమవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో 24 మంది వార్డు కౌన్సిలర్లు ఉన్నారు. అసమ్మతి కౌన్సిలర్లు చైర్మన్‌తో పాటు మరో 15 మంది కౌన్సిలర్లు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు, ఎమ్మెల్యే నిర్వహించే కార్యక్రమాలకు గత కొద్ది నెలల నుండి దూరంగా ఉంటూ వస్తున్నారు. వార్డు కౌన్సిలర్లకు సరైన గుర్తింపు లేకపోవడం, మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా ఉన్నప్పటికీ తమ వార్డులలో స్థానిక ఎమ్మెల్యే ఇతరులను ప్రోత్సహించడం జీర్ణించుకోలేని కొందరు కౌన్సిలర్లు అసమ్మతి బాట పట్టారు. మరికొందరు స్వతహాగానే ఎమ్మెల్యే కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత కొద్దిరోజులు కిందట పార్టీకి చెందిన ఉన్నత నాయకత్వం ఐ ప్యాక్ టీమ్ ఆత్మకూరు పట్టణంలో సంచరించి వాటికి దూరంగా ఉంటున్న కౌన్సిలర్లతో వ్యక్తిగతంగా మాట్లాడారు. మెజార్టీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే తమ పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా దూరంగా ఉంటున్నామని ఐ ప్యాక్ టీంకు వివరించినట్లు సమాచారం. మరో ఐదారు రోజుల్లోపు చైర్మన్ నాయకత్వాన అసమ్మతి కౌన్సిలర్లు తగు నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిసింది. అసమ్మతి నేతలు, కౌన్సిలర్లు ప్రతిపక్షం పార్టీ వైపు చూస్తున్నారా లేదా తమ అసమ్మతినిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తారా అన్న విషయంపై పట్టణంలో బహిరంగ చర్చ నడుస్తోంది. స్థానిక ఎమ్మెల్యేకు కౌన్సిలర్ల తీరు మింగుడు పడడం లేదు. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా చక్రపాణి రెడ్డి అసమ్మతి కౌన్సిలర్లతో పలుమార్లు చర్చలు జరిపారు. అయినా వారు ఎమ్మెల్యే వెంట నడిచేందుకు ఇష్టపడడం లేదని తెలిసింది. శ్రీశైలం నియోజకవర్గం కేంద్రమైన ఆత్మకూరు మున్సిపాలిటీలో మెజార్టీ వార్డు కౌన్సిలర్లు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం పట్ల జిల్లా కేంద్రంలో కూడా వైసిపి నాయకులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. చైర్మన్ డాక్టర్ ఆసియా తండ్రి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్ నాయకత్వాన వీరంతా ఒక్కటవుతున్నట్టు తెలుస్తుంది. మెజార్టీ వార్డు కౌన్సిలర్లు పార్టీ మారితే ఆ ప్రభావం శ్రీశైలం నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోని వైసిపి నాయకులు, కార్యకర్తలపైన ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిపై అసమ్మతి గళాన్ని వినిపిస్తున్న మెజార్టీ వార్డు కౌన్సిలర్లు టిడిపి వైపు చూస్తున్నట్లు ప్రచారం కూడా జరుగుతుంది. రాబోవు రెండు మూడు రోజుల్లోనే ఆత్మకూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ల వైఖరి వెల్లడయ్యే అవకాశం కనిపిస్తుంది.

రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి

- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వ్యవసాయం, పాడి, పరిశ్రమ ఇతర ఉపాధి రంగాలపై ఆధారపడి జీవిస్తూ అర్హులైన వారందరికీ రుణాలు ఇవ్వడంతో పాటు కౌలు రైతులకు పెద్ద ఎత్తున రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు బ్యాంకర్లను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ కె. నరసింహారావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్డిఓ నాగ ప్రవీణ్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ టీవీ రమణ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ, పాడి పరిశ్రమ ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సి.సి కార్డులు మంజూరు చేసిన 22,740 మంది కౌలు రైతులకు విరివిరిగా రుణాలు అందించాలని బ్యాంకర్లను సూచించారు. కరువు మండలాలుగా ప్రకటించిన పాణ్యం, బనగానపల్లి, గడివేముల, మిడుతూరు, పగిడ్యాల, బేతంచర్ల మండలాల్లో ఖరీఫ్ లో తీసుకున్న పంట రుణాలను రిజర్వ్ బ్యాంక్ నిబంధనల మేరకు రీ షెడ్యూల్ చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులతో పాటు పాడి పరిశ్రమ, ఇతర అన్ని ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలని బ్యాంకర్లను, అధికారులను ఆశించారు. జగనన్న బడుగు వికాసం కింద చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల యూనిట్లకు రుణాలందించి యువ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి ఉపాధి కల్పనకు తోడ్పాటును అందించాలన్నారు. పీఎంఈజీపి, హౌసింగ్, స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర స్కీము రుణాలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించి అర్హులయిన వారందరికీ రుణాలను అందించడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 26 నుండి మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బ్యాంకర్లు తమ తమ పరిధిలోని ఖాతాదారుల్లో అవగాహన కల్పించేందుకు క్యాంపులు నిర్వహించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలిచ్చిన రైతులకు వ్యవసాయం చేసుకోవడంలో అవగాహన కల్పించాలని **మిగతా 6వ పేజీలో...**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



భూమి పట్టాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి అన్నారు. గురువారం ప్యాపిలిలోని షాదిఖానాలో మండలంలోని 291 కుటుంబాలకి 411 ఎకరాల వ్యవసాయ భూమికి సంపూర్ణ హక్కు పట్టాలు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పౌరుల ధన, మాన, ప్రాణాలను రక్షించే బాధ్యత ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. గతంలో దళారుల ద్వారా తహసీల్దార్ల కార్యాలయాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేదన్నారు. 'సుబ్బారెడ్డీ.. డోన్ నియోజకవర్గం సీటు నీకు వస్తుందో లేదో చూసుకో.. టిడిపి నుండి రోజుకో పేరు వస్తుంది..' అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పారదర్శ కతతో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని చెప్పారు. సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం స్వతంత్ర్యంగా పట్టాలను పంపిణీ చేస్తోందన్నారు. ఉన్న భూములను ఆక్రమించడం, కబ్జాలు చేయడమే గత పాలకుల పన్నారు. మండలంలో వ్యవసాయానికి సంబంధించిన పొలం విలువ సగటున ఎకరానికి రూ.10 లక్షలు ఉంటుందని, రూ.40 కోట్ల విలువైన భూమిని 292 మంది కుటుంబాలకు పంపిణీ చేశామన్నారు. డీ పట్టా భూములపై సంపూర్ణ హక్కుల వల్ల 3,600 ఎకరాల భూమిని 2,100 మందికి అందించామన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుంచి పైప్ లైన్ ద్వారా కృష్ణా జలాలు రాబోతున్నాయన్నారు. 30 ఏళ్ల క్రితం పీ.వి నరసింహారావు సమయంలో ఆగిపోయిన పామిడి నీటి పథకాన్ని పునరుద్ధరించామన్నారు ఫ్యాను ఇంట్లో, సైకిల్ బయట, టీ గ్లాస్ సింక్‌లో ఉండాలన్న ముఖ్యమంత్రి మాట మరవొద్దన్నారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ శ్రీరామరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, డోన్ మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజా నారాయణమూర్తి, ప్యాపిలి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, ప్యాపిలి సర్పంచ్ లక్ష్మీదేవి, బోర మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రాము, కమతం భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో సాయి మనోహర్, ఈఓఆర్డి బాలకృష్ణ, మస్తాన్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, నిజాముద్దీన్, శ్రీనివాసులు, అంజి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టి రమేష్ కుమార్

కేంద్రం క్రూరత్వాన్ని ఖండించండి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్

ప్రజాశక్తి - పాణ్యం

గత పది రోజులుగా హర్యానా, పంజాబ్ బార్డర్లో వేలాది మంది రైతులు చేస్తున్న ఆందోళనను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి వారిపైన డ్రోన్లతో టియర్ గ్యాస్ వదులుతూ, వాటర్ క్యాన్లు ఉపయోగించుకొని వారి పైన చల్లుతూ పిల్లెట్ గన్‌లతో వారి పైన దాడి చేస్తూ క్రూరంగా వ్యవహరిస్తోందని ప్రజలందరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి రమేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు, రైతు సంఘం జిల్లా నాయకుడు కే భాస్కర్ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు చేసినటువంటి ఆందోళన ఫలితంగా మోడీ ప్రభుత్వము క్షమాపణ చెప్పి రైతులకు ఇచ్చినటువంటి హామీలు అమలు పరచాలని కోరుతూ మళ్లీ ఆందోళన చేస్తున్న రైతులపై విచక్షణారహితంగా హర్యానా పోలీసులు, కేంద్ర ప్రభుత్వ బలగాలు దాడులు చేయడం దారుణం అన్నారు. చివరికి రబ్బర్ బుల్లెట్లతో రైతులపైన దాడి చేసిన ఫలితంగా పంజాబ్ బటిండ జిల్లా బాలోక్ గ్రామానికి చెందిన యువరైతు శుభకరణ్ సింగ్ రబ్బర్ బుల్లెట్ తగిలి 21 సంవత్సరాల యువకున్ని కేంద్రం బలి తీసుకుందన్నారు. యువరైతు మరణం రైతుల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందే తప్ప వెనకడుగు లేదని భవిష్యత్తులో రైతుల ఆందోళన జిల్లాలో కూడా మరింత తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. వెంటనే యువ రైతుకు వారి కుటుంబానికి న్యాయం చేయాలని నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

ఆర్‌టిసి అభివృద్ధికి కృషి

- నంద్యాల - చెన్నై బస్ సర్వీస్ పునః ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆర్‌టిసి సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు పేర్కొన్నారు. గురువారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ నందు ఆర్‌ఎం ఆధ్వర్యంలో నంద్యాల చెన్నై బస్ సర్వీసు(6444)ను వారు పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో నంద్యాల నుండి చెన్నైకి ఉన్న బస్సు సర్వీస్ నిలుపుదల కావడంతో ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డితో సంప్రదించి తిరిగి సర్వీసును పునః ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రానున్న రోజుల్లో నూతన బస్ సర్వీసులు నంద్యాల నుంచి వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసి బస్టాండ్‌లో నెలకొన్న పలు సమస్యలను ఆర్‌ఎం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను యూనియన్ ప్రతినిధుల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆర్‌ఎంతో సంప్రదించి చర్యలు తీసుకుం టున్నామని, సీఎం దృష్టి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. త్వరలో 6నూతన బిఎస్-6 బస్సు సర్వీసులు ఏర్పాటుచేసి ప్రయాణికులకు అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ బస్సు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్‌ఎం మాట్లాడుతూ నంద్యాల- చెన్నై బస్ సర్వీసును పున ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ బస్సు సర్వీస్ ప్రతి రాత్రి నంద్యాల నుండి 9 గంటలకు బయలుదేరి చెన్నైకి 6గంటల 45 నిమిషాలకు చేరుతుందని, అలాగే చెన్నై నుండి రాత్రి 8గంటలకు బయలుదేరి నంద్యాల కు ఉదయం 6 గంటలకు చేరుతుందని తెలిపారు. ముందస్తుగా ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం ఉందని ఈ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఆర్టీసీకి రాష్ట్రవ్యాప్తంగా హైర్ బస్సులను తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా నంద్యాల జిల్లాకు 20 నూతన హైర్ బస్సులను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యం అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం రాజియా సుల్తానా, డిపో మేనేజర్ గంగాధర్ రావు,ఎస్పీపీడీసీల్ డైరెక్టర్ శశికళ రెడ్డి,వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ,కిరణ్ కుమార్,రఫీ,అదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బస్సు సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, ఆర్టీసీ ఆర్ ఎం తదితరులు



మాట్లాడుతున్న ఆళ్ళగడ్డ డిఎస్‌పి

ఎన్నికలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - చాగలమర్రి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఆళ్ళగడ్డ డిఎస్‌పి షేక్ షర్ఫుద్దీన్ తెలియజేసారు. చాగలమర్రి పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. స్టేషన్‌కు విచ్చేసిన డిఎస్‌పికి ఎంపిపి వీరభద్రుడు,ఉప సర్పంచ్ సోహెల్,వైసీపీ నాయకులు చక్రం బీడీ షబ్బీర్,తదితరులు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ పరధిలో 34 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఎన్నికలకు ముందుగానే గ్రామాలలో రౌడిషీటర్లను, అనుమానితులను బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల మోడల్ ఆఫ్ కోడ్ కండక్ట్ పై పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య పాల్గొన్నారు.

వైసిపి నాయకులు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు మండలం తిమ్మనపల్లె గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గురువారం వేల్పనూరులో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపి కండువా కప్పుకున్న వారిలో పిచ్చెన్న గారి వెంకటేష్, పసుపులేటి రాము, పెద్ద మద్దిలేటి, వెంకటేష్, జయకృష్ణ, పిచ్చన్న, శ్రీరాములు తదితరుల ఆధ్వర్యంలో సుమారు 35 కుటుంబాలు వున్నాయి. వారందరికీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



రైతులను ముంచుతున్న ఎఎం గ్రీన్ ఎనర్జి కంపెనీ

ప్రజాశక్తి - పాణ్యం

రూ.26 వేల కోట్ల పెట్టుబడితో 120 మంది రైతుల నుంచి భూమిని సేకరిస్తున్న సోలార్ ప్రాజెక్టు పేరుతో ఏఎం గ్రీన్ ఎనర్జీ కంపెనీ భూ సేకరణ 2013 చట్టం అమలు జరపకుండా రైతులను నిలువునా మోసం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, సిఐటియు నాయకులు కే భాస్కర్, రైతు సంఘం జిల్లా నాయకులు ఓ .ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పాణ్యం మండలం ఆలమూరు గ్రామంలో భూములు కోల్పోయిన రైతులను ఉద్దేశించి వారు మాట్లాడారు. గ్రామసభలు జరుపుకుండా రైతులతో చర్చించకుండా కంపెనీ వారు ఏకపక్షగా పట్టా భూములకు రూ.12 లక్షలు ,డీపట్టా భూములకు ఎనిమిది లక్షలు ధరలు నిర్ణయించి కొందరికి రైతుల అకౌంట్లో డబ్బులు వేయడం, మరికొందరికి చెట్టు చెక్కులు ఇవ్వడం జరుగుతోందని వీటిని వెంటనే నిలుపుదల చేసి కలెక్టర్ జోక్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారానే భూసేకరణ చేయాలని, రైతులతో చర్చించి చట్ట ప్రకారం ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో గెలిచి పదవులను అనుభవిస్తున్నటువంటి ప్రజాప్రతినిధులు ప్రజలకు సహకరించే బదులు సోలార్ కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై అమాయకులైన రైతుల పొలాలను అతి తక్కువ ధరలకు కంపెనీ వారికి కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి తమదిరైతు ప్రభుత్వం అని ప్రకటిస్తూనే మరోవైపు తన ప్రభుత్వంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు లక్షలాది రూపాయలు రైతుల కడుపు కొట్టి సోలార్ కంపెనీ యాజమాన్యంతో పంచుకున్నరని ఆరోపించారు. వెంటనే ఈ విధానాలకు స్వస్తి చెప్పాలని లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.



రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

మార్కెట్ యార్డును ప్రారంభించిన మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - డోన్

పట్టణంలో కొలుములపల్లికి వెళ్లే రహదారిలో 60 లక్షల రూపాయలతో నిర్మించిన వెజిటేబుల్ మార్కెట్ యార్డును రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బేతంచర్ల మండల రైతుల సమస్యలను సిఎంకు తెలిపిన వెంటనే సౌకర్యవంతమైన మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం హర్షణీయం అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. బేతంచెర్ల పట్టణంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు వేల కుటుంబాలకు 470 కోట్ల రూపాయలను లబ్ధి చేకూరిందన్నారు. భూమి సంపూర్ణ హక్కు పత్రాలు తదితర అనేక అభివృద్ధి పనులు ప్రతిపక్షాలకు కనపడవన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి డోను నియోజకవర్గంలోని పట్టణం అన్ని గ్రామాలకు కృష్ణా జలాలను అందించే విధంగా రూ.351 కోట్లతో వాటర్ బ్లడ్ పనులు జరగడం అభివృద్ధి కాదా అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డిని అభిమానులు గజమాలతో, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డి, ఉర్దూ అకాడమీ రాష్ట్ర నాయకులు ఎస్ మూర్తి జావలి, ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎస్ కాజా హుస్సేన్, జడ్పిటిసి శివలక్ష్మి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళి కృష్ణ, నాగరాజు, సర్పంచులు కోడే వెంకటేశ్వర్లు, గుమ్మగాల రాజు, చిన్న మద్దమ్మా, రంగాపురం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, బీరేలి నాగేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ఎన్నికల నియమాలతో విధులు నిర్వహించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - రుద్రవరం

ఎన్నికల నియమాలని అనుసరించి అధికారులు విధులు నిర్వహించాలని ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, బూత్ లెవెల్ అధికారులు, పోలీస్, ఎంసిసి, సెక్టార్ ఆఫీసర్స్ తదితర అధికారులతో ఎన్నికల నియమావళి పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నియమావళి అనుసరించి ఎన్నికల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నియమాలని అతిక్రమించిన వారిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. పోలింగ్ కేంద్రాల వసతులు పెండింగ్ ఉన్న పోలింగ్ కేంద్రాల వసతులను పరిష్కారము తదితర అంశాలపై ఆయన వివరించారు. 18 సంవత్సరాలు లోపు పిల్లలతో ఎన్నికల ప్రచారం నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొత్తగా 80 సంవత్సరాలు పైబడిన వద్ధులకు వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ విధానమును ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. వారి ఇంటి దగ్గరికి వెళ్లి పోస్టల్ విధానముతో ఓటు హక్కును వినియోగించుకొనేలా కొత్త విధానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో రామచంద్ర, డిప్యూటీ తాసిల్దార్ రవీంద్ర ప్రసాద్, ఏఎస్ఐ బాలన్న, శోభన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ రామసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది వీఆర్వోలు బూతు లెవెల్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి

- జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి
- ప్యాపిలి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి -ప్యాపిలి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. గురువారం ప్యాపిలి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రికార్డులను పరిశీలించి, ముఖ్యమైన కేసుల గురించి ఆరా తీశారు. ఎప్పటికప్పుడు అప్డేట్ లో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యతతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను అరెస్ట్ చేయాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాల, 1930, డయల్ 112, 100 నంబర్లు వాటి ఉపయోగంపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

25న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన టెక్కేలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ఓపెన్ కాటగెరీలో నిర్వహిస్తున్నామని చెస్ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ చెస్ పోటీలలో ప్రతిభ చూపి ంచిన వారికి ప్రముఖ ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఎస్ రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో రూ. 22 వేల నగదుతో పాటు జ్ఞాపికలు అందచేయడం జరుగుతుందన్నారు. ఈనెల 24వ తేదీలోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9010451585 ద్వారా సంప్రదించాలని కోరారు.



పాత బస్టాండ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి సంబంధించిన పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

నేడు విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-డోన్

శుక్రవారం డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ నందు మహాత్మా గాంధీ విగ్రహన్ని,ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలను శుక్రవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. గురువారం డోన్ పట్టణం లోని పాత బస్టాండ్ సర్కిల్ నందు మహాత్మా గాంధీ విగ్రహన్ని,ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహల పనులను మున్సిపల్ చైర్మన్ రాజేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ మొదటగా కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములువిగ్రహాన్ని ప్రారంభిస్తారని,అక్కడి నుంచి పాదయాత్రగా బయలుదేరి పాత బస్టాండ్ లో ఉన్నటువంటి మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.అనంతరం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ నందు వాలంటరీలకు వందనం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరామ్,డిఈ రసూల్,వైయస్సార్సీపీ నాయకులు బోయఅశోక్,టీచర్స్ కాలనీ పెండేకల్లు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



తులసి రెడ్డి, లక్ష్మీనరసింహతో ఆళ్లగడ్డ కాంగ్రెస్ నాయకులు

నిరుద్యోగులకు సిఎం జగన్ మోసం

- 'చలో సెక్రటేరియట్'లో ఆళ్లగడ్డ కాంగ్రెస్ నేతలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా విమర్శించారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం విజయవాడలో చలో సచివాలయం ముట్టడి కార్యక్రమానికి ఆళ్లగడ్డ తాలూకా నుంచి కాంగ్రెస్ నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా హుస్సేన్ బాషా మాట్లాడుతూ చలో సచివాలయం ముట్టడి కార్య క్రమానికి వెళ్లనివ్వకుండ పోలీసులు విచక్షణ రహితంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ 6 వేలతో వేసింది 'దగా డీఎస్సీ' ఇచ్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ బాష, నాయకులు మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.



మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

సుబ్బలక్ష్మి మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని డి.వనిపెంట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చెంచురెడ్డి సతీమణి సుబ్బలక్ష్మి (54) గుండె పోటుతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, సంతాపం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సేవాదల్ కార్యదర్శి వెంకటరమణ, వైసీపీ నాయకులు ఎంపిటిసి పత్తినారాయణ, సుబ్బయ్య,శ్రీధర్,వీరయ్య, శేషురమేష్, రహమాన్, సుబ్బరాయుడు, తదితరులు ఉన్నారు.

'ఉమ్రా యాత్ర విజయవంతం కావాలి'

ప్రజాశక్తి - బనగానపల్లె



పట్టణ ఖాజీ సాహెబ్ దస్తగిరిస్వామి దర్గా పీఠాధిపతి ఖాజి సయ్యద్ ముఫ్తి అబ్దుల్ సాహెబ్ వెళ్తున్న ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి చేయాలని మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఉమ్రా, మక్కా, బాగ్దాద్ యాత్రకు వెళుతున్న ఖాజీ సాహెబ్ దస్తగిరిస్వామి దర్గా పీఠాధిపతి ఖాజి సయ్యద్ ముఫ్తి అబ్దుల్ సాహెబ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. హజ్రత్ మహబూబ్ సుభాని దర్గాలో బిసి రాజారెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఫాతెహాలు సమర్పించారు. అనంతరం సాహెబ్ గారితో ఆత్మీయ సమావేశమై యాత్ర వివరాలను అడిగి తెలుసుకుని పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ 25 రోజులపాటు దైవ ప్రార్ధన నిమిత్తం ఉమ్రా, మక్కా, బాగ్దాద్ వెళుతున్న యాత్ర విజయవంతం కావాలని కోరారు.

సత్కరించిన కాటసాని ఓబుల్ రెడ్డి

దస్తగిరి స్వామి దర్గా పీఠాధిపతి జండే వాలే సాహెబ్ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ ఖాద్రి వెళ్తున్న ఉంబ్రా మా అక్క యాత్ర విజయవంతం కావాలని వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జండే వాలే సాహెబ్ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ ఖాద్రి 120 మంది భక్తులతో కలిసి 25 రోజులపాటు మక్కా, బాగ్దాద్ లాంటి ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్ర ఉమ్రాకు బయలుదేరుతున్న సందర్భంగా వైసిపి యువ నేత కాటసాని ఓబుల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి ఉమ్రా యాత్రకు సాగనంపారు.



జండే వాలే సాహెబ్ సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్ ఖాద్రి సన్మానిస్తున్న కాటసాని ఓబుల్ రెడ్డి

జొన్న రైతుల పడిగాపులు..

- చోద్యం చూస్తున్న అధికారులు.

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



అధికారులతో మాట్లాడుతున్న రైతులు

నంద్యాల పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్న వేర్‌హౌస్‌కు జొన్నలను మూడు రోజుల కిందట తెచ్చిన రైతన్నలు అమ్మకానికి పడిగాపులు కాస్తున్నారు. అధికారులు వివిధ రకాల మెలికలు పెట్టడంతో అవస్థలుపడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరు ధాన్యాల్లో భాగంగా నంద్యాల జిల్లాలో ప్రజలకు ఇచ్చే రేషన్లో బియ్యంలో కిలో తగ్గించివాటికీ బదులు కిలో జొన్నలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే జొన్న సాగు చేసిన రైతుల పంట ఆయా పరిధిల్లోని ఆర్‌బికేలలో ఈ క్రాప్ నమోదు.. ఈ కెవైసి నమోదు చేసుకున్న రైతుల జొన్నలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నాణ్యతను పరిశీలించి వాటిని కొనుగోలు చేశాకే ఆర్‌బికేల నుండి సంబంధిత అధికారులు పర్మిట్‌లు ఇచ్చాకే రైతులు జొన్నలను సివిల్ సప్లై అధికారుల వద్దకు తెచ్చామని, తీరా ఇక్కడికి తెచ్చాక తూకాల పేరుతో మూడురోజులు ఇక్కడ ఉంచుకొని తీరా కొన్ని ట్రాక్టర్లలోని లోడ్ క్వాలిటి లేవని తీసుకోమని వెనక్కు తీసుకెళ్లాలని అధికారులు ప్రటించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సరుకును క్షేత్రస్థాయిలో పరిశీలించి కూడా మళ్ళీ జొన్నలు బాగా లేవని చెప్పడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ట్రాక్టర్ బాడుగలు, వాటి కూలీలు ఎవ్వరు కట్టాలని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కనీసం రైతులు కలిసి మాట్లాడటానికి కూడా సివిల్ సప్లై అధికారులు అవకాశం ఇవ్వడం లేదని జొన్నల లోడ్ తెచ్చిన రైతన్నలు వాపోతున్నారు. జొన్నలు బాగా లేవని దాదాపు 100 బస్తాలను అధికారులు పక్కకు పెట్టా రు.. జొన్నలు బాగాలేకపోతే పర్మిట్ ఏలా ఇచ్చారని కష్టాపురం రైతులు ఆరోపిస్తున్నారు. నంద్యాల, గోస్పాడు మండలాలతోపాటు, ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి పలు గ్రామాలనుండి జొన్నలనువేర్ హౌస్ కు తెచ్చాక కేవలం కష్టాపురం చెందిన రైతులవి మాత్రమే టెక్నీకల్ సిబ్బంది పేరుతో సివిల్ సప్లై అధికారుల శాంపిల్స్ సేకరించి నాణ్యత లేవని తప్పుడు నివేదిక లు చేస్తూ రైతులను ఇబ్బంది కి గురి చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఒక వైపు రైతులకు ఇబ్బంది లేకుండా నేరుగా రైతు ముంగిట వెళ్లి జొన్నలు కొనుగోలు చేయాలని చెపుతుంటే ప్రభుత్వానికి అపఖ్యాతి వచ్చేలా సివిల్ సప్లై అధికారులు వ్యవహరిస్తున్న తీరును రైతులు తప్పు పాడుతున్నారు. గోదాములకు తెచ్చిన జొన్నలు తీసుకోకపోతే గోదాములవద్దె ఆందోళన కు దిగుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు



రాష్ట్రంలోని మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. గురువారం సున్నిపెంటలో సచివాలయం-2లో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అమ్మఒడి, విద్యాదీవెన, వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా అర్హులైన వారికి అందుతున్న నేపథ్యంలో మహిళలు ముందు వరుసలో ఉన్నారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ల కోత, వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను నిలువునా నీరుగారుస్తారని చెప్పారు. మళ్లీ జగన్ ప్రభుత్వం వస్తే అన్ని పథకాలు సజావుగా నెరవేరుతాయని, ఇంతకన్నా అభివృద్ధి బాటలో నడుస్తామన్నారు. సుండిపెంట కాలనీలో దాదాపు నీటి సమస్య కోసం 70 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు ఎన్నికలు అయిన తర్వాత పూర్తిస్థాయిలో చేపట్టి పరిష్కరిస్తానన్నారు. అనంతరం 333 పొదుపు సంఘాలకు రూ. 1 కోటి 80 లక్షల 4 వేల 110 చెక్‌ను మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్వయం సంఘాల ప్రాజెక్టు మేనేజర్ పుల్లయ్య, ఎస్‌బిఐ మేనేజరు, వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు భరత్ రెడ్డి, ఎంఏ రజాక్, గుండయ్య యాదవ్, సచివాలయ కన్వీనర్లు సరస్వతి, ఆటో మల్లికార్జున, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

పత్రిక స్వేచ్ఛను హరిస్తున్న వైసిపి

- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్



పత్రికలు,మీడియా స్వేచ్ఛను వైసిపి ప్రభుత్వం హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తుందని డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు బరితెగించి పత్రికలు,మీడియా రంగం పై దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గు చేటని దీనిని తీవ్రంగా ఖండిస్తు న్నామని అన్నారు. వైసీపీ తాటాకు చప్పుట్లకు భయపడే ప్రసక్తేలేదని,పోలీస్ అధికారులు దాడు లు చేసిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షిం చాలని మరల ఇటువంటి వి పునరావతం కాకు ండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

నేడు బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ రావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ అభివృద్ధి నివేదికలతో హాజరుకావాలన్నారు. జెడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

లడ్డు పాకశాలలకు అల్యూమినియం పాత్రలు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం లడ్డు పాకశాలకు అల్యూమినియం, స్టీల్ పాత్రలను గురువారం హైదరాబాదుకు చెందిన వివిన్ డ్రగ్స్ అండ్ ఫార్మాసూటికల్ లిమిటెడ్ కంపెనీకి చెందిన బి.పర్వతయ్య విరాళంగా అందజేశారు. అల్యూమినియం పాక గిన్నెలు 20, బూంది గిన్నెలు 30, స్టీల్ పెద్ద కురిపిలు 28, స్టీలు పొయ్యిలు 2, మిక్సీ జార్, స్టీల్ బూందీ పలకలు 19, వంటి పాత్రలు అందజేశారు. వీరు గతంలో కూడా ఇలాంటి పాత్రలు విరాళంగా అందజేశారని దేవస్థానం పర్యవేక్షకులు రవికుమార్ తెలిపారు.

రైతులకు పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలి

(5వ పేజీ తరువాయి..)వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ అన్ని వనరులు వున్న నంద్యాల ప్రాంతంలో పాడి పరిశ్రమాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతుల్లో అవగాహన కల్పించడంతోపాటు సబ్సిడీ లింక్డ్ రుణాల అందించేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. చెంచుగూడెంలలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత కల్పించడంతో పాటు వారి గూడెంలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించాలని బ్యాంకర్లకు సూచించారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పొదుపులక్ష్మి మహిళలు తమ భర్తలు తీసుకున్న పంట రుణాలను లింక్ చేస్తూ బ్యాంకర్లు బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేయడం లేదంటున్నారని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. ఆర్ఓఎఫ్ఆర్ కింద పట్టాలిచ్చిన రైతులకు కూడ క్షేత్రస్థాయిలో రుణాలు ఇవ్వాలన్నారు. వివిధ రంగాలలో నైపుణ్యత శిక్షణా తరగతులకు పాణ్యంలోని ఎస్సార్ బీసీ కాలనీ భవనాలను వినియోగించుకోవాలని బ్యాంకర్లను సూచించారు. జగనన్న హౌసింగ్ స్కీం కింద ఇచ్చే రుణాలకు ఇన్కమ్ టాక్స్ పెట్టకుండా రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరారు. అంతకుముందు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక అమలులో డిసెంబర్ 31 నాటికి 93 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. ఈ రుణ ప్రణాళికలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ, పారిశ్రామిక ఇతర ఉపాధి రంగాలకు మంజూరు చేసిన రుణ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, అన్ని సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులపై దాడి హేయమైన చర్య : రైతు సంఘం

- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి - పాములపాడు



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వస్తున్న రైతులపై హర్యానా-పంజాబ్ సరిహద్దులో పోలీసుల దాడిని ఖండిస్తూ గురువారం పాములపాడు మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలయ్యలు మాట్లాడుతూ రైతుల పోరాటంలో యువ రైతు మరణించడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా రైతుల పోరాటాన్ని అణిచివేయడం సరైనది కాదన్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాల యేసు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైసిపి నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని హాజీ నగర్, మారుతి నగర్, సాయి బాబా పేట, చెంచు కాలనీలలో రూ.3.66 కోట్లతో పూర్తయిన సిసి రోడ్ల శిలాఫలకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా నియోజకవర్గంలో వైసిపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మన్సూర్, మున్సిపల్ కమిషనర్ కిషోర్, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కౌన్సిలర్‌లు షేక్ అబ్దుల్ రవూఫ్, చాంద్ భాష, మానపాడు అశోక్, కాటెపోగు చిన్న రాజు, మైనారిటీ జోనల్ ఇంఛార్జి అబూబక్కర్, రజిని కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, నాగటూరు సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ బొల్లెద్దుల రామక్రిష్ణ, ఆర్ట్ శ్రీను, పి.రమేష్, 12వ వార్డు వైసిపి నాయకులు మధుసూదన రెడ్డి, ముచ్చుమర్రి భాష, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చిన దళితులకు భూములు చూపాలి : సిపిఎం

- భూములు చూపకపోతే నిరవధిక దీక్షలకు పూనుకుంటాం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మిడుతూరుకు చెందిన దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపాలని, భూములు చూపకపోతే నిరవధిక దీక్షలకు పూనుకుంటామని



ఆర్డిఓ దాసుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు అన్నారు. గురువారం నందికొట్కూరు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీవో దాసును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, నాయకులు కే భాస్కర్ రెడ్డి, ఓబులేసు, పకీర్‌సాబ్, గోపాలకృష్ణ, కర్ణ తదితరులు మిడుతూరు దళితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడుతూరుకి చెందిన దళితులు, బీసీలు 40 కుటుంబాలకు 1996లో అలగనూరు పొలిమేరలో పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారని తెలిపారు. పాసు పుస్తకాలపై బ్యాంకు రుణాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇచ్చారని, కానీ భూములు మాత్రం ఇంతవరకు చూపలేదన్నారు. స్పందించిన ఆర్‌డిఒ వెంటనే భూములు చూపించాలని మిడుతూరు తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో నరసింహ, ఏసన్న, గ్రామస్తులు సుజ్ఞానం, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మున్సిపాలిటీలని హాజీ నగర్ కాలనీ 13వ వార్డులో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్వో విజయలక్ష్మికి సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల నుండి అనేక కాలనీలలో పైపులైన్ సమస్య వల్ల నీరు రావడం లేదన్నారు. ట్యాంకరు 300 రూపాయల చొప్పున కొనుగోలు చేసుకుని ప్రజలు నీటిని వాడుకుంటున్నారని చెప్పారు. అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ పక్కల సందులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని, సమస్యను పరిష్కరించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ప్రజల నుండి నీటి, చెత్త, ఇంటి పన్నులు వసూలు చేసుకుంటూ రోజువారీ కనీస అవసరాలైన నీటి సమస్య పరిష్కరించకపోవడం విచారకర మన్నారు. నీటి సమస్య పరిష్కారం కోసం చొరవ చూపాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఎం నాయకులు టి గోపాలకృష్ణ, కాలనీవాసులు చంద్ర లీల, మాబాష, రాజు, రహీం, సుజాత, సువార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పౌష్టికాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెంట్రల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సహకారంతో టిబి యూనిట్ ఆత్మకూరు ఆధ్వర్యంలో 15 మంది టీబీ వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహార కిట్లను గురువారం పంపిణీ చేశారు. వైద్యధికారులు షేనాజ్, స్ఫూర్తి, బోజిరెడ్డి, శ్రీవాణి మాట్లాడుతూ కిట్లలో ఉన్న వాటిని క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. అనంతరం వైద్యాధికారులు మార్చి 3 నుండి 6వ తేదీ వరకు జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి హెల్త్ అసిస్టెంట్స్, ఆశ, వాలంటీర్‌లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ రేణుక, ఎంపిహెచ్ఇఒ నజీర్ అహ్మద్, టిబి సూపర్వైజర్ రవికుమార్, సూపర్వైజర్ సుభాషిణి, సిహెచ్‌ఒలు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

O.S. NO.605/2022

సత్తెనపల్లి సుశీలమ్మ. ...వాది

వర్సెస్

డి.పి. సుబ్బరాయుడు. వయసు 64 సం. తండ్రి లేట్ ఓబన్న, హిందూ, రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయ్, ఇంటి నెంబర్. 26-608-Z-5B, శ్యాంనగర్, నంద్యాల టౌన్ & జిల్లా. ...ప్రతివాది

ప్రతివాది కి దావా సమన్లు

పై దావా నందు వాది ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి దావా మొత్తం డబ్బులు రాగోరి పై దావా మొత్తం అసలు వడ్డీ కలిపి,5,00,800/- రూపాయలు మొత్తం రాగోరి ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 12-3-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించ బడునని మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 12-3-2024

ఇట్లు
V.M. **శ్రీరాములు**
M. **అనిత కుమారి,**
వాది పరం అడ్వకేట్స్, నంద్యాల

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : నంద్యాల

O.S. NO: 425/2020

యు.సుబ్బరాయుడు. ...వాది

V/S

పసుపులేటి సుబ్రమణ్యం S/O సుబ్బరాయుడు ఇంటి నెం.28/1042, సాయిబాబా నగర్. నంద్యాల టౌన్ & జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పైన తెలిపిన వాదికి రావలసిన బాకీ మొత్తం రాగోరి నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో పైన తెలిపిన ప్రతివాది పైన ఒక దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా లో ప్రతివాది అయిన మీరు ఎన్నిమార్లు సమన్లు పంపించినా కూడా అవి తీసుకోవడానికి మీరు అందుబాటులో లేనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాది అయిన మీకు తెలపడమైనది. కావున సదరు ప్రతివాది పసుపులేటి సుబ్రమణ్యం అయిన మీరు 12-03-2024 తారీఖున ఉదయం 10:30 గం.కాలములో పైన తెలిపిన కోర్టులో స్వయంగా కానీ ఒకీలు ద్వారా కాని హాజరు అయి ఏవేని ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోనవలయును అట్లు లేని యెడల మీ పరోక్షమున దావాను తీర్మానించబడునని ఇందు మూలంగా తెలుయజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 12-03-2024

ఇట్లు
యన్.శ్రీనివాసులు బాబు,
వాదిపరం అడ్వకేట్, నంద్యాల.

IN THE COURT OF PRINCIPAL JIUNIOR CIVIL JUDGE: NANDYAL

O.S.273/2021

Naraboyina Vijaya Chandrudu. ....Plaintiff

Vs.

Shaik Basha ....Defendant

SUIT SUMMONS TO DEFENDANT

Shaik Basha, S/o. Shaik Mohiddin, Retired ASI, H.No.138, Street No.A-21, Near Majeed, Shadiq Nagar, Nandyal Town, kurnool District now Nandyal Dist.

Take notice that the plaintiff has filed the above suit against you for recovery of amount of Rs.2,57,169/- due under promissory note, and the said case posted on 12-03-2024 for making your appearance. In case of default in appearing on 12-03-2024 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 12-03-2024

ఇట్లు
M. Siva Sankara Reddy
K. Gouri Shankar
Advocate, Nandyal

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, NANDYAL

ORIGINAL SUIT NO.202 / 2022

Andhra Pragathi Grameena Bank, Main Branch, Nandyal, Kurnool District Represented by its Branch Manager ....Plaintiff

-Versus-

1. Chowtapalli Rama Pullaiah
2. Mandla Swami Reddy
3. Gunnala Venkata Subbareddy

.....................Defendants

SUIT SUMMONS TO 2nd DEFENDANT

2nd DEFENDANT: Mandla Swami Reddy, S/o. Hussain Reddy, Talamudipi village, Midthuru mandal, Kurnool District Now Nadyal Dist.

Take notice that the plaintiff's bank has filed the above suit against you and others for recovery of amount of Rs.6,53,065/- due under loan account, and the said case posted on 21-03-2024 for making your appearance. In case of deiault in appearing on 21-03-2024 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 21-03-2024 ఇట్లు
M. Siva Sankara Reddy
Advocate, Nandyal

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : నంద్యాల

O.S. NO. 522/2020

యస్.బాలి రెడ్డి. ...వాది

V/S

గోపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి S/o శివ నాగిరెడ్డి ఇంటి నెం.28-851-R4-1, విశ్వనగర్, నంద్యాల టౌన్ & జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పైన తెలిపిన వాదికి రావలసిన బాకీ మొత్తం రాగోరి నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో పైన తెలిపిన ప్రతివాది పైన ఒక దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా లో ప్రతివాది అయిన మీరు ఎన్నిమార్లు సమన్లు పంపించినా కూడా అవి తీసుకోవడానికి మీరు అందుబాటులో లేనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాది అయిన మీకు తెలపడమైనది. కావున సదరు ' ప్రతివాది గోపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి అయిన మీరు 12-03-2024 తారీఖున ఉదయం 10:30 గం.కాలములో పైన తెలిపిన కోర్టులో స్వయంగా కానీ ఒకీలు ద్వారా కాని హాజరు అయి ఏవేని ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోనవలయును అట్లు లేని యెడల మీ పరోక్షమున దావాను తీర్మానించబడునని ఇందు మూలంగా తెలుయజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 12-03-2024

ఇట్లు
యన్. శ్రీనివాసులు బాబు
వాదిపరం అడ్వకేట్, నంద్యాల.

మహారాజ శ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నంద్యాల

I A.No.1881/2022

IN

O.S. NO.605/2022

సత్తెనపల్లి సుశీలమ్మ. ...వాది/ పిటిషనర్

వర్సెస్

డి.పి. సుబ్బరాయుడు. వయసు 64 సం. తండ్రి లేట్ ఓబన్న, హిందూ, రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయ్, ఇంటి నెంబర్. 26-608-Z-5B, శ్యాంనగర్, నంద్యాల టౌన్ & జిల్లా. ...ప్రతివాది / రెస్పాండెంట్

ప్రతివాది/రెస్పాండెంట్ కి దావా నోటీసులు

పై దావా నందు వాది ప్రతివాది పై దావా దాఖలు చేసి ఉండి దావా మొత్తం డబ్బులు రాగోరి బయలు స్థలం పై అటాచ్మెంట్ కోరి,దావా మొత్తం అసలు వడ్డీ కలిపి 5,00,800/- రూపాయలు మొత్తం రాగోరి ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశ పూర్వకంగా తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేదీ: 12-3-2024 న ఉదయం. 10.30 గంటలకు మీరు గానీ మీ తరపు వకీలు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. మీరు హాజరుకాని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ. 12-3-2024

ఇట్లు
V.M. **శ్రీరాములు,**
M. **అనిత కుమారి,**
వాది పరం అడ్వకేట్స్, నంద్యాల

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : నంద్యాల

O.S.NO. 711/2021

కెనరా బ్యాంక్ (ఈ-సిండికేట్ బ్యాంక్) R.S. Road బ్రాంచ్ మేనేజర్, నంద్యాల. ...వాది

V/S

యడవల్లి విశ్వనాథ్ S/O నటరాజ శర్మ ఇంటి నెం.17-114-F1-A2-10, జగజ్జనని నగర్, నంద్యాల టౌన్ & జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పైన తెలిపిన వాదికి రావలసిన బాకీ మొత్తం రాగోరి నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో పైన తెలిపిన ప్రతివాది పైన ఒక దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావా లో ప్రతివాది అయిన మీరు ఎన్నిమార్లు సమన్లు పంపించినా కూడా అవి తీసుకోవడానికి మీరు అందుబాటులో లేనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాది అయిన మీకు తెలపడమైనది. కావున సదరు ప్రతివాది యడవల్లి విశ్వనాథ్ అయిన మీరు 12-03-2024 తారీఖున ఉదయం 10:30 గం.కాలములో పైన తెలిపిన కోర్టులో స్వయంగా కానీ ఒకీలు ద్వారా కాని హాజరు అయి ఏవేని ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోనవలయును అట్లు లేని యెడల మీ పరోక్షమున దావాను తీర్మానించబడునని ఇందు మూలంగా తెలుయజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 12-03-2024

ఇట్లు
యన్. శ్రీనివాసులు బాబు
వాదిపరం అడ్వకేట్, నంద్యాల.